మంచిర్యాల-అరుణాచలం ప్రత్యేక బస్సు

మంచిర్యాలటౌన్, జూలై 10 : తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో గురు పౌర్ణమి సందర్భంగా 21న జరిగే గిరి ప్రదక్షిణ చేసే భక్తుల సౌకర్యార్థం మంచిర్యాల ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డీఎం రవీంద్రనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 19న మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాల నుంచి బస్సు బయల్దేరి, 20న ఉదయం 6:30 గంటలకు కాణిపాకం వర సిద్ధి వినాయక టెంపుల్ చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడ దర్శనం అనంతరం తమిళనాడులోని వెల్లూర్ గోల్డెన్ టెంపుల్ లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకొని, సాయంత్రం 7 గంటలకు అరుణాచలం చేరుకుంటుందని వివరించారు. అక్కడ రాత్రి బస అనంతరం 21న గిరి ప్రదక్షిణ, అరుణాచలేశ్వరుడి దర్శనం ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు తిరుగు ప్రయాణం ఉంటుందని వివరించారు. తిరుగు ప్రయాణంలో 22న శక్తిపీఠం గద్వాల జోగులాంబ అమ్మవారి దర్శనం, పూర్తిచేసుకొని, సాయంత్రం 7 గంటలలకు మంచిర్యాల చేరుకుంటుందని పేర్కొన్నారు. ఇందులో టికెట్ ధర ఒక్కొక్కరికీ పోను,రాను రూ.5వేలు, ఉంటుందని, భోజనం, వసతి ప్రయాణికులే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు.

లంబాడీతండా(ఎస్) పాఠశాల తనిఖీ

విద్యార్థులతో మొక్కలు నాటుతున్న రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాసులు

కాసిపేట, జూలై 10 : కాసిపేట మండలం లంబాడీతండా(ఎస్) ప్రాథమికోన్నత పాఠశాలను ఎస్సార్సీ విద్యాసాగర్‌రావుతో కలిసి ఎస్సీఈఆర్టీ రాష్ట్ర పరిశీలకుడు జే శ్రీనివాసులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మౌళిక వసతులు, మధ్యాహ్న భోజనాన్ని, రికార్డులను పరిశీలించారు. అనంతనం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్ట వాణికుమారి, నెన్నెల లచ్చయ్య, ఉపాధ్యాయులు తనుకు నాగేశ్వర్‌రావు, జంగంపల్లి సురేశ్, శ్రీకాంత్, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

చైర్మన్‌కు స్వాగతం

దండేపల్లి, జూలై10 : గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన కోట్నాక తిరుపతికి మండలంలోని గూడెం వద్ద పార్టీ శ్రేణులు బుధవారం ఘన స్వాగతం పలికారు. సత్య నారాయణ స్వామి ఆలయ సింహద్వారం వద్ద పూజలు చేశారు. అనంతరం లక్షెట్టిపేట చౌరస్తా వరకు బైక్ ర్యాలీ తీశారు. దండేపల్లి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు స్వాగతం పలికి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేంచంద్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, కంది హేమలత, సతీశ్, నాయకులు అడాయి కాంతారావు, జంగు తదితరులున్నారు.

కాసిపేట, జూలై 10 : కాసిపేట మండల కేంద్రంలోని కరీంనగర్ చౌరస్తాలో ఆదివాసీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన అధ్యక్షుడు మడావి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి సిడాం గణపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, గౌరవాధ్యక్షుడు మడావి గంగారాం, పెంద్రం ప్రభాకర్, పెంద్రం తిరుపతి పాల్గొన్నారు.

ఏజెన్సీ దళితులను ఆదుకోవాలి

జైనూర్, జూలై 10 : ఏజెన్సీ దళితులను ఆదుకోవాలని అంబేద్కర్ పూలే మహాజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుద్దాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పీపుల్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హామీ ఇచ్చిన విధంగా ఇప్పుడు పహనీలు ఇచ్చి రైతు బంధు, రైతు భీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పూలే మహా జన సంఘం జిల్లా అధ్యక్షులు దండగుల మహేశ్, మాంగ్ సమాజ్ జిల్లా నాయకులు మవాడే దత్తా, కొటంబే గున్వంత్, అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు కాంబ్లే బాబాసాహేబ్, నాయకులు కాంబ్లే నాగోరావ్, భుతాళే వెంకటి, అశోక్ నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

జైనూర్, జూలై 10 : కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వర్‌రావు తరిమెల నాగిరెడ్డి సంస్మరణ సభ కరపత్రాలను బుధవారం గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు కుటి కెల శంకర్ ఆ సంఘం సభ్యులు బుధవారం విడుదల చేశారు. 26న ఉట్నూర్ పట్టణంలోని తరిమెల నాగిరెడ్డి నగర్‌లో సంస్మ రణ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీడం ధర్ము, సిడం రాజు, కోడప జంగు, వెడ్మా దేవు, ఆత్రం గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మందమర్రి, జూలై 10 : మందమర్రి మండలం అందుగులపేట గ్రామ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సంద్ర ధర్యయ్య(42) అక్కడికక్కడే మృతి చెందాడు. ధర్యయ్య నిత్యావసర సరుకుల కోసం పెట్రోల్ బంక్ సమీపంలో గ్రామం వైపు రోడ్డు దాటుతుండగా, మంచిర్యాల వైపు వెళ్తున్న గుర్తు తెలియని బొలేరో వాహనం ఢీ కొట్టింది. తీవ్ర గాయాలై, మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాల దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. కాగా, అదే రోడ్డుపై బైక్‌పై వస్తున్న మంచిర్యాలలోని రాజీవ్‌నగర్‌కు చెందిన శ్రీకాంత్.. మృతదేహాన్ని గమనించకుండా అదుపుతప్పి కిందపడ్డాడు. తలకు తీవ్రగాయాలయ్యాయని వివరించారు. 108 వాహనంలో మంచిర్యాల దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

మందమర్రి, జూలై 10 : వనమహోత్సవంలో భాగంగానాటుతున్న మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని మందమర్రి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. మందమర్రి మార్కెట్‌లోని ఆర్టీసీ బస్‌స్టేషన్ ఆవరణలో బుధవాం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులతో కలసి కమిషనర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు తమ ఇండ్ల ఆవరణలో మొక్కలు నాటి, సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, సభ్యులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, జూలై 10 : వన మహోత్సవంలో భాగంగా చింతలమానేపలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపీడీవో కోట ప్రసాద్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో గోవర్ధన్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు ఆసీఫ్ అలీ, కైలాస్, శంకర్, విష్ణేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

25న బహిరంగ వేలం

కాగజ్‌నగర్, జూలై 10 : కాగజ్‌నగర్ పట్టణం ఇందిరా మార్కెట్‌లోని చికెన్, మటన్ సెంటర్స్ వెనుకాల నూతనంగా నిర్మించిన 11 వాణిజ్య గదులకు ఐదేళ్ల అద్దె ప్రాతిపదికన మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 25న బహిరంగా వేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు, రూ.25 వేల ధరావత్తు నగదు, డీడీ రూపేన చెల్లించాలని సూచించారు. చికెన్ సెంటర్ వెనుక గదులు పొందిన వారు గుడ్‌విల్ కింద రూ.3,33,288 (నాన్ రీఫండబుల్), మటన్ సెంటర్ వద్ద గదులు పొందిన వారు రూ.3,85,400 (నాన్ రీఫండబుల్) 15 రోజుల్లో కార్యాలయంలో చెల్లించి, అగ్రిమెంట్ చేసుకోవాలని వివరించారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 10 : అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. కలెక్టరేట్‌లో బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఇంజినీరింగ్, విద్యాశాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని విద్యాశాఖ ఆధీనంలో గల 426 ప్రభుత్వ పాఠశాలలు, 17 కేజీబీవీలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 282 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతీ పాఠశాలలో విద్యుదీకరణ, తాగునీరు, మూత్రశాలల నిర్మాణం, అదనపు తరగతి గదుల పనులు, ఇతర మరమ్మతులు త్వరగా పూర్తిచేసి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఇంజినీరింగ్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఎరువుల కొరత లేకుండా చర్యలు

జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులతో ఎరువుల నిల్వ, సుబాబుల్, యూకలిప్టస్ మొక్కల పెంపకం ద్వారా అధిక లాభాల సాధనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎరువులు, పిచికారి మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆగ్రో, డీసీఎంఎస్, ఫ్యాక్స్ ద్వారా రైతులు ఎరువులు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు చేయాలన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- వేతనాలు ఇవ్వడంలో అలసత్వం
- అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశ కార్యకర్తల ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు

తాండూర్, జూలై 10 : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశ కార్యకర్తలకు వేతనాలు ఇవ్వడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం విమర్శించారు. కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా తాండూర్ ఐబీ కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశ కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ తీశారు. తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పావని, ప్రమీల, సత్యవతి, సీతాబాయి, సుజాత, కరుణ, జయశ్రీ, విజయలక్ష్మి, పూలవతి, శారద, బాలభారతి, సక్కుబాయి, రాజేశ్వరి, సావిత్రి, భాగ్య, లక్ష్మి, భారతి, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

తాండూర్ : సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు

కోటపల్లిలో..

కోటపల్లి, జూలై 10 : ఆశ కార్యకర్తలకు వేతనాలు పెంచడంతో పాటు, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కోటపల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం వైద్యరంగానికి బడ్జెట్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు.

దహెగాంలో ర్యాలీ..

దహెగాం, జూలై 10 : దహెగాంలో మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన, పంచాయతీ కార్మికులు, ఆశ కార్యకర్తలు ర్యాలీ తీశారు. సీఐటీయూ మండలాధ్యక్షురాలు జయప్రద, కో కన్వీనర్ అజ్రమ్మ, కార్మికులు జ్యోతిలక్ష్మి, రాజేశ్వరి, శోభారాణి, పంచాయతీ కార్మికులు అరుణ్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్‌లో..

పెంచికల్‌పేట్, జూలై 10 : పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ తీశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు శ్రీలత, చంద్రకళ, భూలక్ష్మి, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో నల్ల బ్యాడ్జీలతో నిరసన..

కాగజ్‌నగర్ టౌన్, జూలై 10 : కాగజ్‌నగర్ తహసీల్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ ముస్కుర్ అలీకి పలు డిమాండ్లతో కూడిన వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు శ్రీలత, మంగ, జయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

కెరమెరిలో ధర్నా..

కెరమెరి, జూలై 10 : కెరమెరి తహసీల్ కార్యాలయం ఆవరణంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ధర్నా చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ కుటికెల ఆనంద్‌రావు ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సావిత్రి, అనసూయ, కవిత, గుణసుందరి, పద్మ, రాధ, ఆయ్యుబాయితో పాటు, ఆయాలు, మధ్యాహ్న భోజన వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో..

మందమర్రి రూరల్, జూలై 10 : మందమర్రి తహసీల్ కార్యాలయం వద్ద ఆశ వర్కర్లు ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దులం శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వినూత్న ఆలోచనలకు వేదిక

ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్సు

నస్పూర్, జూలై 10 : విద్యార్థుల వినూత్న ఆలోచనలకు వేదిక ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్సు అని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం డీఈవో యాదయ్యతో కలిసి ఇన్‌స్పైర్ మనక్ అవార్డ్స్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతీ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి తప్పకుండా ఐదు నామినేషన్లు పంపేలా ప్రధానోపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు, రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికైతే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, అధిక సంఖ్యలో జిల్లా నుంచి నామినేషనుల పంపించాలని సూచించారు. సెప్టెంబర్ 15లోగా నామినేషన్లను వెబ్ పోర్టల్ www.inspireawards-dst.gov.inలో పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

కాగజ్‌నగర్, జూలై 10 : కాగజ్‌నగర్ పట్టణంలోని పేపర్ మిల్లు క్రీడామైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ అంజయ్యకు వినతిపత్రం అందించారు. వ్యాయామం చేసుకునేందుకు మున్సిపల్ తరపున ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ముంజం ఆనంద్, మల్లేశ్, రమేశ్, బోడేకర్ రామ్, రామ్‌కుమార్, వెంకన్న, మధూకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థి తండ్రి నిరసన

కాగజ్‌నగర్, జూలై 10 : కాగజ్‌నగర్ పట్టణం శ్రీనగర్ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్‌లో బుధవారం సర్‌సిల్క్ కాలనీకి చెందిన ఓ విద్యార్థి తండ్రి నిరసన తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ చైతన్య స్కూల్‌కు చెందిన బస్సు సమయపాలన పాటించకపోవడంతో తన కొడుకు విద్యాపరంగా నష్టపోతున్నాడని నిరసనకు దిగినట్లు స్పష్టం చేశాడు. ఉదయం ఆలస్యంగా రావడం, సాయంత్రం స్కూల్ సమయం కాకముందే ఇంటికి తరలిస్తున్నారని మండిపడ్డాడు. ఒక్కో రోజు మధ్యాహ్న భోజన సమయానికి స్కూల్‌కు వెళ్లిన సందర్భాలూ ఉన్నాయన్నాడు. శ్రీ చైతన్య స్కూల్‌కు బస్సు సౌకర్యం ఉందంటేనే చేర్పించానని, ప్రవేశ ఫీజుతో పాటు బస్ ఫీజూ చెల్లించానని తెలిపాడు. కానీ బస్సు ఆలస్యంగా రావడంతో తీవ్ర ఇబ్బందులుపడున్నామని, ఈ విషయాన్ని హెచ్ఎం దృష్టికి తీసుకెళ్లినా రూపూమాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డాడు. సోమవారం నుచి సమస్య పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో నిరసన విరమించాడు. కాగజ్‌నగర్ పట్టణంతో పాటు, మండలంలోని విద్యార్థులు, కాగజ్‌నగర్ డివిజన్‌లోని సిర్పూర్(టీ) మండలంలోని విద్యార్థులు, ఆసిఫాబాద్ డివిజన్‌లోని రెబ్బెన మండలానికి చెందిన విద్యార్థులు శ్రీ చైతన్య స్కూల్‌లో చదువుకుంటున్నారు. వీరికి కేవలం రెండు బస్సులే ఉండడంతో నాన్‌లోకల్ విద్యార్థులను ముందుగా తరలించిన తర్వాత లోకల్ విద్యార్థులను తీసుకువచ్చేందుకు బస్సులు వెళ్లడంతో తమ పిల్లలకూ ఆలస్యమవుతున్నదని పలువురు తల్లిదండ్రులు అంటున్నారు. అలాగే స్కూల్‌లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. అయినా జిల్లా, మండలస్థాయి అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ రాధా రేష్మీ జయన్‌ను వివరణ కోరగా, స్కూల్ విద్యార్థుల కోసం కొత్త బస్సు కొనుగోలు చేసినట్లు, త్వరలో అందుబాటులో తేనున్నట్లు తెలిపారు.

నిరసన తెలుపుతున్న విద్యార్థి తండ్రి

పోలీసుల అండతో రైతులకు అన్యాయం

కాగజ్‌నగర్, జూలై 10 : పోలీసుల అండదండతో పోడు రైతులకు అన్యాయం చేయడం సరికాదని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. కాగజ్‌నగర్ మండలం కడంబాలోని పోడు భూములను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోలీసు బలగాలను అడ్డుపెట్టుకొని పోడు భూముల్లో చెట్లు నాటుతున్నారని, భూములను స్వాధీనం చేసుకుంటున్నారని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సీఎం ఇచ్చిన హామికి వ్యతిరేకంగా ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోడు రైతులు భూములు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, పోడు భూముల స్వాధీనం నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉన్నారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

మందమర్రి రూరల్, జూలై 10 : మందమర్రి మండలంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో షీ టీం సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా షీ టీం, భరోసా సెంటర్ సిబ్బంది ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్సో, బాల్య వివాహాలు, వరకట్న చట్టాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్ లైన్ మోసాలు తదితర అంశాలపై వివరించారు. మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, సతీశ్, భరోసా సెంటర్ సిబ్బంది విజయ, ప్రియాంక, స్కూల్ ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు సుష్మా మాధురి, సబిత, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసీపీ

జైపూర్, జూలై 10 : కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రసూల్‌పల్లి బస్టాప్‌లో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను బుధవారం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ తమ వ్యాపార సముదాయల వద్ద, ఇంటి పరిసరాల్లో సీసీ కెమారాలు ఏర్పాటు చేసుకోవాలని ఏసీపీ సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా దొంగతనాలు, నేరాలు జరుగకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీధర్, స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు.

విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

జన్నారం, జూలై 10 : మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన నిరుపేద దళిత విద్యార్థి సిరిపెల్లి అశ్విన్‌కుమార్‌కు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉద్యోగులు సేకరించిన విరాళాలతో కొనుగోలు చేసిన ల్యాప్‌టాప్‌ను కర్రె అమర్‌నాథ్‌రెడ్డి బుధవారం అందజేశారు. అశ్విన్‌కుమార్ తల్లి 2003లో, తండ్రి రాజయ్య 2017లో మృతిచెందారు. పదో తరగతిలో 10జీపీఏ, ఇంటర్ బైపీసీ 94.7శాతం మార్కులు, శ్రీకొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీలో బీఎస్‌సీ(హన్స్)లో 76.61శాతం మార్కులతో డిగ్రీలో ఉత్తీర్ణత సాధించాడు. పీజీ ఎంట్రెన్స్‌లో మంచి ర్యాంక్ సాధించి, హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ అగ్రికల్చర్ కళాశాలలో ఎంఎస్సీ (అగ్రికల్చర్) అడ్మిషన్ పొందాడు. అశ్విన్‌కుమార్ పరిస్థితిని ముందుగా తెలుసుకున్న నిర్మల్‌వాసి అమర్‌నాథ్‌రెడ్డి ఆర్థికంగా ఆదుకోడంపై సంతోషం వ్యక్తచేశారు.

శాంతి భద్రతల కోసమే కార్డెన్ సెర్చ్

మంచిర్యాల అర్బన్, జూలై 10 : శాంతి భద్రతల కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో బుధవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నంబర్ ప్లేట్ లేని 60 బైకులు, 5 ఆటో ట్రాలీలను గుర్తించి, సరి చేసినట్లు తెలిపారు. ప్రజలకు సైబర్ క్రైమ్, గంజాయి, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, ట్రాఫిక్ రూల్స్, మూఢ నమ్మకాల గురించి అవగాహన కల్పించినట్లు చెప్పారు. మంచిర్యాల టౌన్ సీఐ బన్సీలాల్, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ జేఏసీ నియామకం

మంచిర్యాల (ఏసీసీ), జూన్ 10 : మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షుడిగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన కట్ట రాంకుమార్‌ను నియమించినట్లు జేఏసీ అధ్యక్షుడు మంద రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా, మండల, అడ్డాల కమిటీ నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు. రాష్ట్రంలో రోజురోజుకు ఆటో డ్రైవర్ల సమస్యలు పెరిగిపోతున్నాయని, భవిష్యత్ పోరాటాలకు కార్మికులను సిద్ధం చేయాలని సూచించారు.

డ్రాయింగ్ పోటీలు

బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ శరత్‌కుమార్, భారత్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ నాగరాజు

తాండూర్, జూలై 10 : స్వచ్ఛ పక్వాడాలో భాగంగా భారత్ పెట్రోలియం ఆధ్వర్యంలో స్థానిక విద్యాభారతి పాఠశాలలో బుధవారం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశంపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందించారు. పర్యావరనాన్ని పరిరక్షిస్తామని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ పెట్రోలియం సేల్స్ ఆఫీసర్ నాగర